విశాలాంధ్ర
అనకాపల్లి
పేజి నెం. 6
శుక్రవారం 29, నవంబర్, 2024

నూతన పాల సేకరణ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండల కేంద్రం బుచ్చయ్యపేటలో విశాఖ డెయిరీ నూతన పాల సేకరణ కేంద్రాన్ని విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డెయిరీ డైరెక్టర్ గేదల మాట్లాడుతూ మండల కేంద్రంలోని విశాఖ డెయిరీకి సంబంధించి పాల సేకరణ కొరకు మరొక భవనం అందుబాటులోకి రావడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దేవర అప్పారావు, మాజీ జెడ్పీటీసీ విజయప్పారావు, సీనియర్ నాయకులు డొంకిన అప్పలనాయుడు, మత్సర్ల తాతాజీ పాల్గొన్నారు.

పొంచి వున్న ప్రమాదం

- శిధిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్
- పట్టించుకోని అధికారులు, పంచాయతీ పాలకవర్గం నిర్లక్ష్యం

విశాలాంధ్ర - మునగపాక: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మెరుగైన మంచినీటిని అందించేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి పట్టణ, పల్లెల్లో మంచినీటి పథకాల వాటర్ ట్యాంకులను నిర్మిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు, పంచాయతీ పాలకవర్గం నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. దీనికి ఉదాహరణే మేజర్ పంచాయతీ మునగపాక గ్రామ పంచాయతీ స్థలంలో ఉన్న గ్రామానికి అత్యధికంగా త్రాగునీటి సరఫరా చేసే వాటర్ ట్యాంక్. గత రెండేళ్లుగా ఈ వాటర్ ట్యాంక్ శిధిలావవస్థకు చేరి ప్రమాదకరంగా పెచ్చులూడి కూలేందుకు సిద్ధంగా ఉంది. ఈ వాటర్ ట్యాంక్ కూలితే చుట్టుపక్కల నివసించే పలు ఇళ్లకు భారీ నష్టం వాటిల్లుతుంది. వాటర్ ట్యాంక్ శిధిలావస్థకు చేరినప్పటికీ దీని స్థానంలో కొత్త మంచి నీటి పథకం ట్యాంకును నిర్మించేందుకు పాలకవర్గం చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. మంచినీటి పథకాలకు ఎన్ని నిధులైన సమకూర్చుతామని, పరిశుభ్రమైన త్రాగునీటిని ప్రజలకు అందించాలని పాలకులు, సంబంధిత ఉన్నతాధికారులు ఊక దంపుడుగా ఉపన్యాసాలు ఇవ్వడమే తప్ప ఈ విషయంపై స్పందించిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు కళ్ళు తెరిచి ఈ మంచినీటి పథకం వాటర్ ట్యాంక్‌ను పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కార్మికులు బాగుంటేనే పరిశ్రమలకు భవిష్యత్తు

విశాలాంధ్ర - పరవాడ: కార్మికులు అన్ని విధాలుగా బాగుంటేనే ఆయా పరిశ్రమలకు భవిష్యత్తు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, పెందుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్ గండి బాబ్జి, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. గురువారం వీరు ఫార్మాసిటీలో ఠాగూర్ లాబోరేటరీస్ కంపెనీని వేర్వేరుగా సందర్శించారు. ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను యాజమాన్యాన్ని, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ మనుగడకు పరిశ్రమలు చాలా అవసరం అన్నారు. కానీ ఆ పరిశ్రమలు మానవ వినాశనానికి పునాది కాకూడదని సూచించారు. పరిశ్రమలో ముఖ్యంగా భద్రత ప్రమాణాలు లేని కారణంగానే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కంపెనీల్లో పరిసరాల పరిశుభ్రత కూడా పాటించకపోవడం బాధాకరమన్నారు. వేతనాలు ఎలా ఇచ్చినప్పటికీ చెమటోడ్చి పనిచేస్తున్న కార్మికుల ప్రాణాలకు రక్షణ లేకపోవడం ఆవేదనకు గురి చేస్తుందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పైల జగన్నాథ రావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొండూరు వెంకటరమణ, నాయకులు మాదంశెట్టి నీలబాబు, మోటూరు సన్యాసినాయుడు, చింతకాయల ముత్యాలు, వియ్యపు చిన్నా, బొడ్డపల్లి అప్పారావు పాల్గొన్నారు.

చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేట, మండలంలోని నామవరం, పి.ఎల్.పురం గ్రామాలలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నర్సీపట్నం డి.ఎల్.పి.ఓ. ఎస్.ఎస్.ఎస్.ఎన్.మూర్తి పరిశీలించారు. అలాగే స్వర్ణ గ్రామ పంచాయతీ అసెస్మెంట్ అప్‌లోడ్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి సిహెచ్.చంద్రశేఖరరావు, పంచాయతీ కార్యదర్శులు వై.సత్యనారాయణ, హుస్సేన్, మల్లికార్జున ఆచారి, రామ గోవిందు, శివరాం తదితరులు పాల్గొన్నారు.

ధనిశెట్టిని పరామర్శించిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఇంటికి చేరుకున్న వైసీపీ నాయకులు ధనిశెట్టి బాబురావును ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు పరామర్శించారు. బాబురావును ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జగతా శ్రీను, దేవవరపు రాజేష్ ఖన్నా, పిరాధి రాజు, జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలి

విశాలాంధ్ర - రాంబిల్లి: మండలంలో మురకాడ, కట్టుబోలు, దిమిలి గ్రామాలలో ఉన్న ఎరువులు, పురుగుమందుల షాపులను, రైతుసేవా కేంద్రాలను గురువారం నర్సీపట్నం వ్యవసాయ సహాయ సంచాలకులు టి.శ్రీదేవి తనిఖీ చేశారు. రికార్డులను, లైసెన్సులు, బిల్ పుస్తకాలు, ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీ ధరలకే రైతులకు ఎరువులు, పురుగుమందులు విక్రయించాలని, స్టాకు వివరాలు బ్లాక్ బోర్డుపై వ్రాయాలని దుకాణ యజమానులకు సూచించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫెంగల్ తుఫాను కారణంగా రానున్న 2 రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులంతా వరి కోతలు వాయిదా వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సుమంత, దుకాణ యజమానులు ఉన్నారు.

ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలి

కలెక్టర్ విజయ కృష్ణన్

విశాలాంధ్ర - సబ్బవరం: సోలార్ విద్యుత్ వినియోగంతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. మండలంలోని గుల్లేపల్లి గ్రామంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై లబ్ధిదారులకు అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోలార్ విద్యుత్తు వలన కరెంట్ బిల్లులు తగ్గడమే కాకుండా మిగులు విద్యుత్తును ప్రభుత్వానికి అమ్ము కోవచ్చునని, ఖర్చులు ఆదా చేసుకోవచ్చునన్నారు. అలాగే విద్యుత్ ఉత్పత్తి స్వయంగా మన ఇండ్లలోనే ఉత్పత్తి చేసుకోవచ్చునన్నారు. అతి తక్కువ ఖర్చుతో విద్యుత్తు ఉత్పత్తి సోలార్ సూర్య ఘర్ యోజన వలన సాధ్యమవుతుందని అన్నారు.

ప్రకృతి అందించే వనరులలో సూర్యకాంతితో విద్యుత్తు ఉత్పత్తి వలన కాలుష్యం నివారించవచ్చు నన్నారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం వలన గుల్లేపల్లి గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అందరూ సోలార్ విద్యుత్ కనెక్షన్లకు పెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపి కో పరేటివ్ అయిల్ సీడ్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి, ఎంపీపీ బోకం సూర్యకుమారి, రామునాయుడు, డీపీఓ ఆర్ శిరీష రాణి, ఎంపీ డీవో పి.పద్మజ, వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద్, సర్పంచ్ బండారు మంగ, శ్రీను, మండల టిడిపి అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, కూటమి నేతలు బుదిరెడ్ల కనకరాజు, పడాల వెంకట రమణ, కర్రి కనకరాజు, పెద్దాడ రమణమ్మ, ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద్, అనకాపల్లి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్, అసిస్టెంట్ డిప్యూటీ ఇంజనీర్ నిరీక్షణ అంబేద్కర్, కసింకోట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.రామకృష్ణ, ఏఈలు అశోక్, వీరేంద్ర పాల్గొన్నారు.

హెల్త్, వెల్నెస్ సెంటర్ పరిశీలన

విశాలాంధ్ర - చోడవరం: వడ్డాది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గాంధీ గ్రామ్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌లో ప్రజలకు అందుతున్న సేవలపై అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ టాస్క్ ఫోర్స్ బృందం గురువారం పరిశీలించారు. గర్భిణీలకు, కౌమార బాలికలకు నిర్వహించిన రక్త పరీక్షలు, సెంటర్ యొక్క రిపోర్ట్‌లు, రికార్డులు తనిఖీలు జరిపారు. ఎన్.సి.డి సర్వే, శానిటేషన్‌కు సంబంధించి అవగాహన, క్వాలిటీ సర్వే నిర్వహించాలని టీం లీడర్ డాక్టర్ లూసి కార్డిలియా సూచించారు. ఈ కార్యక్రమంలో వడ్డాది పీహెచ్‌సీ వైద్యాధికారి శకుంతల, ఎం.పీ.హెచ్.ఈ.వో మోసెస్, జిల్లా గణాంక కాధికారి ఏ.రామచంద్రరావు, డిపిఒ జగదీష్, హెచ్‌వి అమ్మాజీ, ఎం.ఎల్.హెచ్.పి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా సిమెంట్ రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని పెదగుమ్మలూరు గ్రామ పంచాయతీ పరిధిలో సిమెంట్ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, మండల పరిషత్ నిధులతో కూడా రోడ్డు కాలువ నిర్మాణ పనులు చేస్తున్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలో వేస్తున్న రోడ్డును మండల పరిషత్ ఏఈ దుర్గా శంకర్ పరిశీలించారు. ఈ పనులను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. నిర్మాణ పనుల్లో నాణ్యతతో చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

రోడ్డు ప్రమాదాల బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించాలి

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రజలలో అవగాహన కల్పించడం, ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ పటిష్ఠంగా నిర్వహించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టగలమని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం జరిగిన ఈ సమీక్షా సమావేశంలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ఆర్ అండ్ బి, రవాణా శాఖ, పంచాయతీ, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో స్థానిక ఎస్.హెచ్.ఓలు కలసి పనిచేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నేషనల్ హైవే, స్టేట్ హైవే లలో తరుచు రోడ్డు ప్రమాదాలు జరిగే 26 (బ్లాక్ స్పాట్స్ ను) ప్రాంతాలను ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో ఎస్.హెచ్.ఓ లు తనిఖీలు చేసి అక్కడ ప్రమాదాలు జరగడానికి కారణాలు, ఎటువంటి ముందు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. రోడ్డు ఇంజినీరింగ్, లైటింగ్, రోడ్డు భద్రతకు సంబంధించిన హెచ్చరిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, కేట్ ఐ, అక్రమ మీడియన్‌లను మూసి వేయించడం, ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్‌లో భాగంగా పెండింగ్ చలానాలను కట్టే విధంగా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, ఎం.వి.ఐలు ప్రకాష్‌రావు, మూర్తి, గోపీకృష్ణ, డి.టి.ఆర్.బి ఎస్సై విక్టోరియా రాణి తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లిలో నేడు ప్రజా దర్బార్

విశాలాంధ్ర - అనకాపల్లి కలెక్టరేట్: పాయకరావుపేట నియోజకవర్గ స్థాయి ప్రజా దర్బార్ కార్యక్రమం 29వ తేది శుక్రవారం ఉదయం 08.00 గంటలకు నక్కపల్లిలోని మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హోం శాఖ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మంత్రి వంగలపూడి అనిత పాల్గొంటారని తెలిపారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన తమ శాఖలోని మండల, డివిజనల్ స్థాయి అధికారులతో కలిసి స్వయంగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అదేశించారు.

కొంగసింగిలో కల్వర్టు లేక ఇక్కట్లు

సీసీ రోడ్డు నిర్మించి కల్వర్టు నిర్మాణం మరచిన అధికారులు

విశాలాంధ్ర - గొలుగొండ: మండలంలోని కొంగసింగి గ్రామంలో ముఖద్వారంలో సిసి రోడ్డు నిర్మించినప్పటికీ కల్వర్టు ఏర్పాటు చేయకపోవడంతో రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అనేకసార్లు మొరపెట్టుకున్న ఎటువంటి ప్రయోజనం లేదని వాహనదారులు, ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగా రాత్రి సమయాల్లో ప్రయా ణాలు సాగించే ప్రజలు, వాహనదారులు ప్రమాదాల బారిన పడి కాళ్లు చేతులు విరగ్గొట్టుకుంటున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పంచాయతీలో అత్యవసర రహదారులు, కల్వర్టుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ

ప్రమాద భరితంగా ఉన్న ఈ కల్వర్టును నిర్మించేందుకు ఎంటు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు విమర్శలు గుప్పిస్తు న్నారు. ఇప్పటికైనా ప్రమాదాలు సంభవించక ముందే కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ఠాగూర్ ఫార్మా ప్రమాదంలో రెండుకు చేరిన మృతుల సంఖ్య

- మరొకరి పరిస్థితి ఆందోళనకరం

జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని ఠాగూర్ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరుతున్న వారి సంఖ్యతో పాటు మృతుల సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతోంది. ఇప్పటికే ఇద్దరు మృతి చెందగా మరో 27మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు తెలుస్తోంది. చికిత్స పొందుతున్న వారిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెబుతున్నారు. ఇప్పటికే ఒరిస్సా రాష్ట్రానికి చెందిన అమిత్ బాగ్(23) బుధవారం ఉదయం మృతి చెందిన సంగతి తెలిసిందే. అలాగే పిఠాపురానికి చెందిన సీహెచ్ వీరశేఖర్(30) చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మృతి చెందినట్లు అధికారుల తెలి పారు. దీంతో మృతుల సంఖ్య రెండుకి చేరింది. ఇదిలా ఉంటే కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సీపీఎం జిల్లా నేతలు కె.లోకనాథం, వివి శ్రీనివాసరావు, ఎం.రాంబాబు గురువారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని, అందుతున్న వైద్య సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ మృతులకు కుటుంబాలకు రూ.కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రమా దంపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. కార్మికుల ప్రాణాలకు ప్రాధాన్యత ఇవ్వనట్లయితే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

పశువులకు బ్రూసెల్లా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

విశాలాంధ్ర - సబ్బవరం: బ్రూసెల్లా వ్యాధి నిరోధక టీకాలను పశువుల యజమానులు తమ పశువులకు తప్పనిసరిగా వేయించాలని అనకాపల్లి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.రామ్ మోహనరావు అన్నారు. మండలంలోని బోధివలస గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రూసెల్లా వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని ఆయన గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రూసెల్లా ఆబర్టస్ అనే అనే సూక్ష్మజీవి వల్ల గేదెలు, ఆవుల్లో వ్యాపించి గర్భస్రావం జరుగుతుందని అన్నారు. ఈ వ్యాధిని నిరోధించేందుకు నాలుగు నెలల నుంచి ఎనిమిది నెలల వయసున్న పెయ్యదూడలకు ఈ టీకాను వేయాలన్నారు. ఈ బ్రూ సెల్లా వ్యాధి నిరోధక టీకాలను బోధవలస గ్రామంలో 10 ఆవు పెయ్యలకు, గుల్లేపల్లిలో 12 పెయ్యలకు, మల్లునాయుడుపాలెంలో 8 పెయ్యలకు వేసినట్లు గుల్లేపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ బి.సంధ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాబర్తి శ్రీనివాసరావు, వార్డ్ మెంబర్ కే.అప్పారావు, కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జి.కోడూరులో నల్లమారమ్మ పండగ

విశాలాంధ్ర - మాకవరపాలెం: మండలం జి.కోడూరు గ్రామంలో రెండేళ్లకు ఒక్కసారి నిర్వహించే నల్లమారమ్మ అమ్మవారి పండగ సందర్భంగా స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామం టీడీపీ అధ్యక్షులు జైబాబు ఆహ్వానం మేరకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు జాతరకు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆర్.వై. పాత్రుడు, మండల, గ్రామ ప్రముఖులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ శిక్షణతో తీవ్రమైన మానసిక ఒత్తిడి

విశాలంధ్ర - అచ్యుతాపురం: రెసిడెన్షియల్ శిక్షణ పేరుతో ప్రధానో పాధ్యాయులను ఉపాధ్యా యులను తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలంటూ యూటీఎఫ్ నాయకులు నిరసన తెలి పారు. గురువారం మండల కేంద్రం లోని గాంధీ విగ్రహం వద్ద యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. యూటీఎఫ్ అనేక మార్లు తెలియజేసి నప్పటికి ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోవడం నేడు మరొక ప్రధానోపా ధ్యాయుడు శిక్షణా తరగతులలో ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకర మన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా శిక్షణా తరగతులు నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో కానీ వేసవి సెలవుల్లో/ ఆన్లైన్లో కానీ నిర్వహించాలన్నారు. క్రొవ్వొత్తులు వెలిగించి చనిపోయిన శ్రీనివాసరావుకి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శ్రీ లక్ష్మీ, మండల అధ్యక్షలు నానాజీ, ప్రధాన కార్యదర్శి సుభాషిణి, రవి కుమార్, కొండబాబు, స్వర్ణ, ప్రసన్న, జీఎస్ ప్రకాష్, మారిశెట్టి అప్పారావు పాల్గొన్నారు.

గొప్ప మానవతావాది జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర - యలమంచిలి: మానవత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని ఎంపీపీ గోవింద్ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ గోవింద్ పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ స్త్రీలకు విద్య ఎందుకు? అంటున్న రోజుల్లో స్త్రీల కోసం పాఠశాలను ప్రారంభించి వారికి విద్యాబుద్ధులు నేర్పించిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని అన్నారు. విద్యలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఆ మహనీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌లు గుప్తా, నాగేశ్వరరావు, మండల కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కౌన్సిలర్‌లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో పల్లెవనం

విశాలాంధ్ర - వి.మాడుగుల: పల్లె వనం కార్యక్రమంలో భాగంగా మాడుగుల గ్రామ పంచాయితీ పరిధిలో గల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిరుపయోగంగా ఉన్న సుమారు 2 ఎకరాల స్థలంలో ఒక ఎకరా స్థలం నందు పిచ్చి మొక్కలను తొలగించి చదును చేశారు. ఈ స్థలంలో జామ, కొబ్బరి వగైరా 5 రకాల మొక్కలను నాటడానికి జాతీయ ఉపాధి హామీ పథకం నుండి ప్రతిపాదన చేయటం జరిగిందని ఎంపీడీవో కొంకి అప్పారావు, ఆసుపత్రి సూపరింటెంట్ బి చంద్రశేఖర రావు తెలిపారు.

పోక్సో కేసులో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - పాయకరావుపేట: పోక్సో కేసులో, మిస్సింగ్ కేసులో సంబంధం ఉండి గత నాలుగు ఏళ్లుగా పోలీసులు కళ్ళు కప్పి మండలంలోని చిననర్సాపురం గ్రామానికి చెందిన గుదాల అజయ్ కుమార్‌ను పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు సీఐ జి.అప్పన్న తెలిపారు.

గంటా యువసేన ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - కశింకోట: మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు జన్మదిన వారోత్సవాలలో భాగంగా ఐదవ రోజు మండలంలోని భీమవరం, పరవాడపాలెం గ్రామాలలో వృద్ధులకు, వికలాంగులకు గంటా యువసేన ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర మాట్లాడుతూ రాజకీయాలలో గంటా అంటే పేరు కాదని ఒక బ్రాండ్ అని, ఓటమి ఎరగని నాయకుడన్నారు. అటువంటి మంచి వ్యక్తికి 16 సంవత్సరాల నుండి పుట్టిన రోజు వారోత్సవాలు చేస్తున్నా గంటా యువసేన ప్రతినిధులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికారిక ప్రతినిధి ఉగ్గిని రమణమూర్తి, మాజీ సర్పంచ్ మేడిశెట్టి నూకరాజు, మాజీ సర్పంచ్‌లు పచ్చి కూర విజయ, రామచంద్ర, సూరిబాబు, మొల్లి శ్రీను, రియాజ్, సురేష్, చలపతిరావు, గణేష్, రమణ, ఎర్ర జ్యోతి కుమార్, గొంతిని నుకేష్, నాయుడు, తిర్రి నాగేష్ పాల్గొన్నారు.

బెల్ట్‌షాప్ వేలంపాట పై పోలీసులు విచారణ

విశాలాంధ్ర-యస్. రాయవరం : మండలంలోని పేట సూది పురం గ్రామంలో బెల్ట్ షాప్ వేలంపాట పెట్టడంపై పోలీసులు విచారణ చేశారు. గ్రామంలోని బెల్ట్ షాపులు నిర్వహణ చేయకూడదని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ అనధికారికంగా వేలం పాట నిర్వహించడంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లడంతో పోలీస్, ఎక్సైజ్ అధికారులు స్పందించారు. దీంతో స్థానిక ఎస్సై ఏ. విభూషణరావు, పాయకరావుపేట ఎక్సైజ్ సిఐ శ్రీనివాసరావు గ్రామంలోని పర్యటించారు. బెల్ట్ షాపు వేలం పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలం నిర్వహించడం చట్ట విరుద్ధమని అటువంటిది ఏమన్నా ఉంటే విరమించుకోవాలని గ్రామ పెద్దలకు ఆదేశించారు. మరల ఇటువంటి జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం

విశాలాంధ్ర -అనకాపల్లి: మతం మారిన దళిత క్రైస్తవుల నుఎస్సీ హోదాను కల్పించబోమని ఉన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని స్వాగతిస్తూ జిల్లా ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమవేదిక ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం జరిగిన సమావేశంలో అధ్యక్షులు బోని గణేష్ మాట్లాడుతూ. హిందూ మతం నుంచి క్రైస్తవానికి మారినప్పుడు వారి కులం గుర్తింపు పోతుందని అలాంటి ఆలోచనలు రిజర్వేషన్ల స్ఫూర్తిని దెబ్బతీస్తాయని ఈ విధానం రాజ్యాంగాన్ని మోసం చేయడమేనని ఇచ్చిన తీర్పు ను ఉన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ మహదేవన్ లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన కీలకతీర్పును స్వాగతిస్తూ ఈ తీర్పు నిజమైన దళిత వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా ఉందని, ఈ తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి మతం మారిన వారిని గుర్తించి వారికి ఎస్సీ హోదాను తొలగించాలని కోరారు. ఫోరం ఫర్ సోషల్ రైట్స్ అధ్యక్షులు కొల్లి చినఅప్పారావు మాట్లాడుతూ. ఎస్సీల నుండి క్రైస్తవ మతాన్ని స్వీకరించి మతాచారాలు పాటిస్తూ మరల హిందువులంటూ తప్పుడు కులధ్రువీకరణ పత్రాలు తీసుకొని నిజమైన దళితుల హక్కులను పొందుతున్నారని నేడు సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పుపై ప్రభుత్వాలు సంబంధిత అధికారులు దృష్టి సారించి నిజమైన దళితులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మైలపల్లి పోతురాజు, సంఘం ఉపాధ్యక్షులు కోనపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు

మధుమేహ నియంత్రణ, జాగ్రత్తలపై శిక్షణ

విశాలాంధ్ర -బుచ్చయ్యపేట: మండలంలోని తురకలపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ ఆయుష్ మిషన్ ఆశా కార్యకర్తల శిక్షణా కార్యక్రమాన్ని ఆయుష్ వైద్యాధికారి యం రామలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆయుష్ ద్వారా ఆరోగ్య సంరక్షణ సాధారణ వ్యాధులతో పాటు మధుమేహం నియంత్రణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించడం పట్ల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి డాక్టర్ సునీల్ మాధవ్ పి హెచ్ ఎం సీతమ్మ హెల్త్ అసిస్టెంట్ నాయుడు పీహెచ్ఎన్ సీతమ్మ హెల్త్ అసిస్టెంట్ నాయుడు ఎల్టి రాజబాబు పలువురు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

కొట్లాట కేసులు ముగ్గురు యువకులకు 14 రోజులు రిమాండ్

గొలుగొండ ఎస్సై పి రామారావు

విశాలాంధ్ర-గొలుగొండ: మద్యం మత్తులో కొట్లాటకు దిగిన యువకులకు న్యాయస్థానం 14 రోజులు రిమాండ్ విధించిందని గొలుగొండ ఎస్సై పి రామారావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 17న మండలంలో పప్పు శెట్టి పాలెం గ్రామానికి చెందిన ముగ్గురి యువకులు దారమటం శివాలయం దర్శనానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో గొలుగొండ గ్రామ శివారులలో గల వీరభద్ర స్వామి గుడి వద్ద నలుగురి యువకులు మద్యం మత్తులో ఉండి పప్పు శెట్టిపాలెం యువకులను కర్రలతో దాడి చేశారన్నారు. ఈ సంఘటనపై విచారణ చేపట్టి సొరమండ రవిబాబు, (అలియాస్) భాను,వారసాగర్, ముత్యం ఉదయ్ అరెస్టు చేసి డిమాండ్ కి తరలించగా న్యాయస్థానం 14 రోజులు ఉందని తెలిపారు మద్యం మత్తులో ఎవరైనా అల్లరులు చేసినట్లయితే అలాంటి వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై రామారావు తెలిపారు

29న భీమ లింగేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

విశాలాంధ్ర -బుచ్చయ్యపేట: మండలంలోని బంగారుమెట్ట పి భీమవరం మార్గమధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీ భీమ లింగేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఈనెల 29న శుక్రవారం కడు రమ్యంగా జరుగునని మాజీ సర్పంచ్ తమరాన దాసు తెలిపారు ఈనెల 29న శ్రీ భీమవరం స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అదే రోజు మా స శివరాత్రి సందర్భంగా వేద పండితులచే మహా రుద్రాభిషేకం చేయబడినని తెలిపారు అదేరోజు మధ్యాహ్నం అయ్యప్ప భవాని శివభక్తులకు, ఇతర భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించిన ని ఆయన తెలిపారు మహా రుద్రాభిషేకం చేసుకుని భక్తులు ఆలయం వద్ద ముందుగా పేరు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు ప్రతి ఒక్కరూ రుద్రాభిషేకంలో పాల్గొవాలని శివుని కటాక్షం పొందాలనిఉత్సవ కమిటీ కాళ్ళ కోటేశ్వరరావు పి రామానాయుడు తెలిపారు

కృష్ణ దేవి పేట అల్లూరి నందనవనంలో మోటారు మరమ్మతులు చేపట్టాలి

నీటి సౌకర్యం లేక వెనుతిరుగుతున్న పర్యాటకులు



విశాలాంధ్ర -గొలుగొండ: గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఎఎల్ పురం గ్రామం లో ఉన్న స్వతంత్ర సమర యోధుడు అల్లూరి సీతారామరాజు నందనవనంలో ఉన్న మోటారు మరమ్మత్తుల గురై నెలరోజులవుతున్న రిపేరు చేయించే నాధుడే కరువయ్యారు. అల్లూరి సమాధులు ఉన్న ప్రాంతం పర్యాటకశాఖ ఆధీనంలో ఉన్నప్పటికీ ఏనాడు కూడా పార్కు పై శ్రద్ధ వహించిన దాఖలాలు లేవని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మోటారు కాలిపోయి నెల రోజులు అవ్వడంతో పార్కులో ఉన్న వివిధ రకాల మొక్కలు అన్నీ కూడా ఎండిపోయి దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనాకనీసం పంచాయితీ పాలకవర్గమైన మంచినీటి మోటారు మరమ్మతులు చేపట్టినట్లయితే నందన వనంలో ఉన్న మొక్కలతో పాటు ఇక్కడికి వచ్చే పర్యాటకులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పలువురు భావిస్తున్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర-రాజాం: రాజాం మండలంలో ఉపాధి పనులు చురుకుగా జరుగుతున్నాయని, గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైన్లుపనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఎంపిడిఓ వి. శ్రీనివాసరావు తెలిపారు. గురువారం అంతకాపల్లి గ్రామంలో రూ.5.80 లక్షలతో జరుగుతున్న సిసి డ్రైన్లు, రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఏపిఓ సాయిరామ్ ఉన్నారు.

29 నుంచి ఎంఎస్ఎంఈల సర్వే లు

పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజరావు

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: జిల్లాలో ఎంఎస్ఎంఈల (సూక్ష్మ,చిన్న , మధ్యతరహా పరిశ్రమలు) సర్వే ఈ నెల 29 నుంచి ప్రారంభం అవుతుందని ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ జి. నాగరాజరావు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని, దీని ద్వారా అన్ని రంగాల్లో ఎంఎస్ఎంఈలను గుర్తించి, భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి సమగ్ర మార్గదర్శకాలను జారీచేసినట్లు చెప్పారు. నవంబర్ 29న ప్రారంభించి 2025 ఫిబ్రవరి 1వ తేదీ నాటికి సర్వే పూర్తికావాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మునిసిపల్, మండలాల పరిధిలో జరిగే ఎంఎస్ఎంఈల సర్వేలకు కమిషనర్లు, ఎంపీడీఓలు నోడల్ అధికారులని, జిల్లా స్థాయిలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ నోడల్ అధికారిగా ఉంటారని పేర్కొన్నారు. సర్వే కోసం ప్రభుత్వం ఒక మొబైల్ యాప్ ను రూపొందించిందని అన్నారు. యాప్ ద్వారా వివరాలు సేకరించేందుకు వార్డు / గ్రామ సచివాలయాల నుంచి ఆరుగురు సిబ్బందిని తీసుకోవాలని కమిషనర్లకు, ఎంపీడీఓలకు సూచించినట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా జిల్లాలోని ఎంఎస్ఎంఈల వివరాలతో పాటు %బఎఝఎ% పోర్టల్ లో నమోదుకావాలని, అందులో భాగంగా యాప్ ద్వారా వివరాలు సేకరించే విధానంపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి సచివాలయ సిబ్బంది ఒక్కొక్కరూ రోజుకి కనీసం ఆరు సర్వేలు పూర్తిచేయాలని, ఆ దిశగా ఆరుగురు సిబ్బంది వెరసి 36 సర్వేలు రోజులో పూర్తిచేస్తారని అన్నారు. గతంలో సర్వే చేసిన వాటికీ సర్వే చేయడం జరుగుతుందని, రోజు వారీ వివరాలు డాష్ బోర్డుపై కనిపిస్తాయని, తద్వారా మునిసిపల్, మండలాల పరిధిలో ఏ మేరకు సర్వే జరిగిందో పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.

రైతులకు శాపంగా ...వరి పైర్లపై విషపురుగులు

ఆందోళనలో రైతాంగం...

విశాలాంధ్ర-బుచ్చయ్య పేట: కాలానికి వ్యతిరేకంగా ప్రకృతి వైపరీత్యాల వలన రైతు తరతరాలుగా నష్టపోతున్నాడు ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో పడుట వలన వ్యవసాయానికి అనుకూలంగా ఉందని రైతులు వరి పంటలను బాగా పండుతున్నాయని అధిక దిగుబడులు వస్తాయని రైతులు సంతోషిస్తున్న సందర్భంలో వరి పంట జీవన ఆధారంగా మారిన కొంతమంది రైతులకు ఇది శాపంగా మారింది. వరి పైర్లపై కొన్ని విషపురుగులు రూపంలో వరి పంటపై చేరి పంటను పూర్తిగా నాశనం చేస్తున్నాయి ఈ పురుగులు ఎక్కడినుంచి వస్తున్నాయో తెలియక రైతులు తలల పీక్కుంటున్నారు ప్రతిరోజు ఉదయం ఎనిమిది తొమ్మిది గంటల కు ఈ పురుగులు కనిపించడం లేదు మరల సాయంత్రం నాలుగు ఐదు గంటల సమయంలో వరి పొలాలపై దాడి మొదలు పెడుతున్నాయి రాత్రంతా వరిపై దాడిని కొనసాగిస్తున్నాయి మరుసటి రోజు చూస్తే వరి ఎన్ను అంత నేలపాలు అయిపోతుంది అది కూడా వరి ఎన్ని పూర్తిగా రెక్కలు విరిగి కింద పడిపోతుంది ఎంత తొందరగా విస్తరిస్తుందంటే కొన్ని గంటల్లోనే ఎకరాలు ఎకరాలు రాలిపోతున్నాయి ఇది చూసిన రైతులు లబో దిబో అని గోల పెడుతున్నారు ఈ సంవత్సరం అంతా ఏం తిని బ్రతకాలో తెలియని పరిస్థితి రైతులకు ఏర్పడింది ఎకరాకు 30000 నుంచి 50 వేల వరకు పెట్టుబడి అవుతుంది చివరకు పంట చేతికి వచ్చేసరికి ప్రకృతి వైపరీత్యం సంభవిస్తుంది ఈ వరిపైనే వ్యవసాయ అధికారులు కూడా చూసి విస్తరి పోతున్నారు ఇది ఏమి అంతు పట్టని తెగలనే దీనికి మందు కూడా కనిపెట్టలేదని చెబుతున్నారు కొంతమంది రైతులు మేలుకొనే కొన్ని మందులు కొట్టడం జరుగుతుంది కొన్నిచోట్ల వారానికి రెండు మూడు సార్లు కూడా ఈ మందులు కొట్టవలసి వస్తుంది ఈ మధ్యన కేంద్ర ప్రభుత్వం విపరీతంగా ప్రకృతి సేద్యం చేయాలని ప్రచారం చేస్తున్న ఆ భ్రమలో పడిన రైతు అకాల వైపరీత్యానికి తీవ్రంగా నష్టపోతున్నాడు ఇప్పుడు పైరు పై దాడి చేసిన ఈ పురుగు ప్రకృతి సిద్ధంగా తయారు చేసిన కాషాయాలో వల్లే వ్యాపిస్తుందని రైతులు వాపోతున్నారు దీని వలన కూడా కొద్ది మంది రైతులు బాగా నష్టపోతున్నారు ఈ పరిస్థితిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాల్సిందిగా ప్రజాసంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి

సిసి రోడ్లు నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలి

మండల టిడిపి, జనసేన అధ్యక్షులు శ్రీనివాసరావు, టెక్కలి పరశురామ్

విశాలాంధ్ర-మునగపాక: యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు కూటమి మండల సమావేశం మునగపాక జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు.కూటమి నాయకులు అందరూ నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సహాయ సహకారాలతో మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు నుండి సిసి రోడ్ల నిర్మాణం త్వరతగతిన పూర్తి చేసినందుకు ఎమ్మెల్యేకు కూటమి నాయకులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే ఎన్ఆర్ఈజీఎస్ నుండి అనుమతి పొందిన పశువుల షెడ్లు నిర్మాణం కూడా వేగంగా పూర్తి చేయాలని తెలియజేశారు.మండలంలో గల వ్యవసాయ రంగానికి సంబంధించిన మైక్రో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ రంజిత వివిధ స్కీమ్స్ సంబంధించి వివరాలను కూడా కూటమి సమావేశం నందు తెలియజేయడం జరిగింది.ఈ సమావేశం మండల టీడీపి పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు,జనసేన అధ్యక్షులు టెక్కలి పరశురామ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బద్దేం సూర్యనారాయణ, ఏ.వి సత్యనారాయణ, కొర్రపాటి వీర రాజశేఖర్, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు కాళ్ళ చంద్రమోహన్,కాండ్రేగుల నాయుడు,ఎల్లపు శ్రవణ్ కుమార్,శరగడం నాగేశ్వరరావు,పోలమరశెట్టి మురళి,విల్లూరి నూకనరసింగరావు, ఉస్తైల్ నాయుడు, కాండ్రేగుల నాగేంద్ర,పాలిపిని అప్పారావు తదితర పాల్గొన్నారు.

కేఎన్ఆర్ పేటలో బాల ఆరోగ్య కార్యక్రమం

విశాలాంధ్ర-అనకాపల్లి: 84 వ వార్డు జీవీఎంసీ, కొత్తూరు నరసింహారావు పేట గ్రామం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొత్తూరు(యన్)లో గురువారం కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల కమిటీ చైర్మన్ కసిరెడ్డి అప్పలకొండ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో వార్డ్ హెల్త్ సెక్రటరీ బొబ్బిలి భవాని మాట్లాడుతూ.పాఠశాలలో ఒకటి నుండి ఐదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్య ప్రగతి రికార్డ్ ప్రతి ఒక్కరికి ఒక పుస్తకాన్ని అందిస్తాము,ఆ పుస్తకంలోని విద్యార్థుల ఆరోగ్య విషయాలను వివరిస్తూ,శరీర బరువు,ఎత్తు,తల,చాతి, చేతులు,చుట్టుకొలతలు తీసి, ఆరోగ్యం పట్ల అవగాహన కనిపిస్తూ,పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు ఏమేమి తీసుకోవాలో విద్యార్థులు వివరిస్తూ,ప్రతి ఆరు నెలలకు ఒకరోజు విద్యార్థిలు ఆరోగ్యం ఉన్నారా లేదా అన్న దానిపై సర్వే చేస్తూ ఉంటాము,వారి చేతి వేళ్ళ ముద్రలను తీసుకుని,మా పై అధికారులకు ప్రతి ఒక్కరి ఆరోగ్య విషయాన్ని తెలియజేస్తూ ఉంటాము.శరీరంలో రక్తం ఎక్కువగా ఉండేందుకు వారానికి ఒకసారి ప్రతి విద్యార్థికి పోలిక్ యాసిడ్ టాబ్లెట్ ని అందజేస్తున్నామన్నాము.ప్రతి విద్యార్థికి ఆధార్ కార్డు ఐడి నెంబర్ ఎలాగో,రాష్ట్ర బాల ఆరోగ్య కార్యక్రమంలో కూడా ఒక ఐడిని ఇస్తూ, తమ జీవితకాలం అదే ఐడి కొనసాగుతుందని అందరికీ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఆశా వర్కర్ దువ్వారపు తవటమ్మ, కొత్తూరు దివ్యాంగుల అధ్యక్షులు కరెల్ల కోటేశ్వరరావు,మడక సూర్యలక్ష్మి, పాల్గొన్నారు.

అంతర్ కళాశాలల యోగా పోటీలో సబ్బవరం డిగ్రీ కళాశాల విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి వండూరి జయలక్ష్మి ఆంధ్ర విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల యోగా పోటీలో పాల్గొని ప్రథమ స్థానంలో విజేతగా నిలిచి ప్రతిభ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ బి .సీతాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చేనెల 24 నుండి 28 వరకు అఖిల భారత స్థాయిలో కాలింగా యూనివర్సిటీ భువనేశ్వర్ లో జరిగే పోటీలకు ఎంపికైందని తెలిపారు. యోగ తానం రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలలో నిరంతరమైన ప్రాక్టీస్ ద్వారా ఈ యొక్క విజయం సాధించానని విద్యార్థి తెలియజేసింది. విద్యార్థి దశలో నాకు మెలుకువలు నేర్పినటువంటి యోగా గురువు గురువు ధన్యవాదాలు తెలుపుతూ, సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి సీతాలక్ష్మి ప్రోత్సాహంతో ఈ స్థాయికి వచ్చానని మరొకసారి తెలియజేస్తూ, జాతీయ స్థాయిలో కూడా మంచి పథకం సాధిస్తానని వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బి. సీతాలక్ష్మి అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.. ఈ కార్యక్రమానికి కళాశాల జాతీయ సేవా సమితి సమన్వయకర్త డాక్టర్ గణేష్ లెక్కల, తదితరులు పాల్గొన్నారు.

50 మద్యం సీసాలు పట్టివేత

విశాలాంధ్ర-రామభద్రపురం: 50 మద్యం సీసాలతో ఒక వ్యక్తిని పట్టుకున్నామని స్థానిక ఎస్సై వెలమల ప్రసాదు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జుమ్ము వలస గ్రామానికి చెందిన అల్లూరి శ్రీనివాసరాజు గురువారం సాయంత్రం ఆర్టిసి కాంప్లెక్స్ వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా 50 మద్యం సీసా లు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నామని అన్నారు. పట్టుకున్న మద్యం సీసాలను సీజ్ చేసి కేసు నమోదు చేశామని అన్నారు.

ఐశ్వర్య లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో సుదర్శన హోమం



విశాలాంధ్ర-జామి: మండలం లోని కుమరాం గ్రామం లోని కళ్యాణ్ నగర్ లో వున్న శ్రీ ఐశ్వర్య లక్ష్మినరసింహస్వామి ఆలయం లో స్వామి వారి తిరు నక్షత్రం అయిన స్వాతి సందర్భంగా గురువారం ఉదయం స్వామి వారి కి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం సుదర్శన హెూమం జరిగింది. ఈసంధర్భంగా అర్చకులు ప్రసాద్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్ని స్వామి వారిని దర్శించుకున్నారు. ..

బెల్ట్ షాపులపై ఎక్సైజ్ దాడులు

విశాలాంధ్ర-చోడవరం : నవంబర్ 28, చోడవరం ఎక్సైజ్ అండ్ ప్రొబేషన్ సర్కిల్ స్టేషన్ పరిధిలో గల దేవరాపల్లి మండలం కొత్తపెంట గ్రామంలో గురువారం ఎక్సైజ్ సీఐ కె.వి.పావునాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు జరిపారు. ఈ దాడుల్లో అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్న సూరెడ్డి అప్పారావు, కంచర్ల నారాయణరావు లను పట్టుకున్నారు. వారు అక్రమంగా కలిగిన 39 మద్యం సీసాలతో పాటు ఇద్దర్ని అరెస్టు చేసి కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

25 కేజీలు గంజాయితో ఇద్దరు వ్యక్తులు అరెస్టు

11 లక్షల 6వేలు నగదు, మూడు సెల్‌ఫోన్లు, కారు సీజ్

విశాలాంధ్ర -గొలుగొండ: విశాఖ ఏజెన్సీ నుండి కర్ణాటక రాష్ట్రానికి అక్రమంగా కారులో తరలిస్తున్న 25 కేజీల గంజాయి తో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నర్సీపట్నం రూరల్ సిఐ ఎల్. రేవతమ్మ తెలిపారు. వీటికి సంబంధించి సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖ ఏజెన్సీ నుండి గురువారం కర్ణాటక రాష్ట్రానికి చెందిన పరశురాం అలియాస్ ప్రశాంత్, రవీంద్ర కారులో కృష్ణ దేవి పేట వస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక అల్లూరి పార్క్ వద్ద కృష్ణ దేవి పేట వై తారకేశ్వరరావు సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్నారు. అనుమానంతో కారును తనిఖీచేపట్టగా కార్ డిక్కీలో రెండు ప్లాస్టిక్ సంచుల్లో 25 కిలోల గంజాయి ఉన్నట్లు, అలాగే ఇంజిన్ బోనెట్ క్రిందన 11 లక్షల 6వేల నగదు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం పరుచుకున్నామని తెలిపారు. దీంతో ఇరువురిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించమని తెలిపారు. పట్టుబడిన నిందితులు గత నాలుగు రోజుల క్రితం కర్ణాటక నుండి విశాఖ ఏజెన్సీకి 12.5 లక్షలు తీసుకొచ్చి గంజాయి కొనుగోలు చేసేందుకు వచ్చారని పోలీసుల తనిఖీలు అధికమవడంతో లక్ష 25 వేల రూపాయలతో 25 కిలోల గంజాయిని కొనుగోలు చేసి మిగిలిన నగదును ఖర్చులు వాడుకున్నారని తెలిపారు. అందులో మిగిలిన నగదను గంజాయిని పట్టుకోవడం జరిగిందని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ దేవి పటం పోలీస్ సిబ్బంది చిరంజీవి, మూర్తి, రామారావు, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు

చోడవరంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర -చోడవరం: చోడవరంలోని వలు పాఠశాలలను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి జి. అప్పారావు నాయుడు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. స్థానిక జెడ్పి బాలికోన్నత పాఠశాలలో ఉదయం 8:30 గంటలకే వచ్చిన డీఈవో పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న భౌతిక శాస్త్రం స్టడీ అవర్ ను పరిశీలించారు. పదవ తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని, విద్యార్థులకు ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులపై సబ్జెక్టు ప్రశ్నలు అడిగి, వారి అవగాహనను పరిశీలించారు. అనంతరం కొత్తగా మంజూరైన సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించారు. మండల విద్యాశాఖ అధికారి కార్యాలయము, భవిత కేంద్రం పరిశీలించారు. లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించి సక్రమంగా పాఠశాలకు రాని విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల క్రమశిక్షణ, పదవ తరగతి ఉత్తీర్ణత శాతంపై హెచ్.ఎం తో మాట్లాడి తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వెంట సిసి వెంకటేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మరిడిమాంబ పండుగ

విశాలాంధ్ర-యస్.రాయవరం: మండలంలో పెనుగొల్లు, సోముదేవపల్లి గ్రామాలలో శ్రీ మరిడిమాంబ పండగ వైభవంగా జరిగింది. గురువారం పండగ సందర్భంగా భక్తులు ఆలయాలకు వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. విద్యుత్ అలంకరణతో పాటు బాణాసంచా కూడా కాల్చారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాన్ని రద్దు చేయండి : ఏపీటీఎఫ్

విశాలాంధ్ర-యస్.రాయవరం: రెసిడెన్షియల్ పద్ధతి శిక్షణా కార్యక్రమములను రద్దు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు, కర్రీ ధర్మారావు, దుర్గాప్రసాద్ లు డిమాండ్ చేశారు వైద్య సదుపాయములు ఉన్నచోట మాత్రమే శిక్షణను ఏర్పాటు చేయాలని చెప్పి, లిఖితపూర్వకంగా ఇచ్చిననూ సరియైన సదుపాయములు కల్పించకుండా శిక్షణ ఇవ్వడం మంచిదికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమములు రద్దు చేసి ఉపాధ్యాయులకు అన్ని సదుపాయములు ఉన్న సెంటర్లలో మాత్రమే శిక్షణ ఇవ్వాలి. లేదా ఆన్లైన్ శిక్షణా కార్యక్రములు ఏర్పాటు చేయాలి. ఉపాధ్యాయులు అనేక ఒత్తిడులమధ్య బాధ్యతలు నిర్వహించవలసి వస్తుందన్నారు. దీనివల్ల ట్రైనింగ్ సమయంలో ఒక ప్రధానోపాధ్యాయుడు చనిపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము నుండి రావలసిన బకాయిలు పి.ఎఫ్.లు, డి.ఇ.లు, ఎ.పి.జి.ఎల్.ఐ.లు మొదలగు వాటికి సంబంధించినవి వెంటనే విడుదల చేయవలసి ఉంది, జివో.117 రద్దు చేయాలని యాప్ ల భారం తగ్గించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-యలమంచిలి : 33/11 కెవి పురుషోత్తపురం సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి పేరంటాలపాలెం (24 గంటలు) ఫీడర్ 11 కెవి పిఎన్ఆర్ పేట ఫీడర్ సంబంధించి లైన్ మెయింటనెన్స్ పనులు (చెట్లు తొలగింపు) నిమిత్తం శుక్రవారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పురుషోత్తపురం, పిఎన్ఆర్ పేట, పులపర్తి, బయ్యవరం ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేయడం జరుగుతుందని విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

నిర్బంధ శిక్షణ... ఉపాధ్యాయులకు శిక్ష

ఏపిటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు

విశాలాంధ్ర-బొబ్బిలి : ప్రభుత్వం మొండితనం తో నిర్వహిస్తున్న నిర్బంధ శిక్షణలు ఉపాధ్యాయులకు శిక్షించేలా ఉన్నాయని ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు అన్నారు. గురువారం ఆయన ఏ పి టి ఎఫ్ కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రెసిడెన్సిల్ తరహాలో 6 రోజుల పాటు 9 కేంద్రాల్లో నాయకత్వ శిక్షణ కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది.మొన్నటికి మొన్న ఏలూరు జిల్లాలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిక్షణ కేంద్రంలో ప్రాణాలు విడిచారు. ఈరోజు విజయనగరం జిల్లా గజపతినగరం లో నిర్వహిస్తున్న నాయకత్వ శిక్షణా కేంద్రం లో భామిని మండలానికి చెందిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మృతి చెందటం బాధాకరం అన్నారు. రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాలు వద్దని ఉపాధ్యాయ సంఘాలు ఎన్నిసార్లు విజ్ఞాపనలు చేసిన విద్యాశాఖ ఉన్నతాధికారులు మొండి పట్టుదలతో ఈ తరహా శిక్షణలను కొనసాగించటం నిర్లక్ష్యమేనని అన్నారు. శిక్షణా కేంద్రాల్లో ఉపాధ్యాయులు మరణిస్తున్నా ప్రభుత్వం ,విద్యాశాఖాది కారులు పట్టించుకోవటం లేదని వాపోయారు. ఉపాధ్యాయులు శ్రీనివాసరావు మృతికి ఏ పి టి ఎఫ్ ప్రఘాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నదని అన్నారు.

గొల్లలచెరువు కబ్జా...

ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-గుర్ల: మండలంలోని కొండగండ్రేడు మధుర గ్రామమైన గొల్లపేట వద్దనున్న గొల్లలచెరువు ప్రస్తుతం కనుమరుగయ్యింది. కొండగండ్రెడ్డు రెవిన్యూ పరిధిలోని 393-1లో 0.97 సెంట్లు గొల్లల చెరువు ఉంది అక్రమణదారులు గత ప్రభుత్వంలో ఆక్రమించడానికి ప్రయత్నించినప్పటికీ అధికారులు అడ్డుకోవడంతో అక్రమణ జరగలేదు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి నేతలు అండదండలతో అక్రమణ చేయడానికి సిద్ధం అయ్యారు. జెసిపి తో చదును చేశారు.